హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు

కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు : ఎంపిడివో

కొమురవెల్లి, జూలై 25, ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో శుక్రవారం ఎంపిడిఓ శ్రీనివాస్ వర్మ ఆధ్వర్యంలో హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీసు బొమ్మ, విఐపి పార్కింగ్, చౌరస్తా వద్ద ఉన్న హోటళ్లలో పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా పంయచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత వర్ష కాలంలో నిల్వ చేసిన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయించొద్దన్నారు. ఆపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలకు కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు బొమ్మ చౌరస్తాలో ఉన్న రాజస్థాన్ హోటల్‌లో తనిఖీ చేయగా కుళ్లిన ఆహార పదార్థాలు ఉండడంతో హోటల్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది కృష్ణ, మల్లేశం, శ్రీను, అరవింద్ తదితరుల ఉన్నారు.

బాలికపై వీధి కుక్కల దాడి

జహీరాబాద్, జూలై 25, ప్రభాతవార్త: పట్టణంలోని డ్రీమ్ ఇండియా కాలనీలో శుక్రవారం వీధి కుక్కలు బాలిక నికితపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. ఇది గమనించి స్థానికులు కుక్కల నుంచి నిఖితను రక్షించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. పట్టణంలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని, మహిళలు, చిన్నారులు, ద్విచక్ర వాహన చోదకులు నిత్యం అవస్థలు పడుతున్నారని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తంచేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడద తొలగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

గాయపడిన బాలిక

కంకోల్ నాయకులతో సమవేశమైన మంత్రి దామోదర రాజనర్సింహ

త్వరలో కంకోల్‌లో పిహెచ్‌సి ప్రారంభిస్తాం

మంత్రి దామోదర్ రాజనర్సింహ

మునిపల్లి, జూలై 25(ప్రభాతవార్త): కంకోల్‌లో కూరగాయల మార్కెట్ పశువుల సంత ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. శుక్రవారం గ్రామానికి చెందిన ప్రతినిధులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంకోల్ గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు సతీష్, మాజీ ఎంపిపి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

కొల్చారం, జూలై 25(ప్రభాతవార్త): సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం కొల్చారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్య సిబ్బందిని ఆరాతీశారు. ఆస్పత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు, గదులు, వార్డులను పరిశీలించారు. వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ సరైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు ఎంపిహెచ్ఈ మదన్మోహన్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తూంకుట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

జహీరాబాద్, జులై 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని తుంకుంట పంచాయితీ కార్యదర్శి గొల్ల బీరప్పను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్లకు గ్రామ పంచాయితీ రికార్డులు పరిశీలించకుండా అక్రమంగా పర్మిషన్ ఇచ్చారని గ్రామానికి చెందిన కర్నే మోహన్ 2024 జనవరి, నవంబర్ మాసాల్లో కలెక్టర్‌లో నిర్వహించిన ప్రజావానిలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులను పరిశీలించిన అదికారులు డివిజన్ పంచాయితీ అధికారిని విచారణ చేయాలని ఆదేశించగా డిఎల్‌పిఓ విచారణ చేపట్టగా పంచాయితీ కార్యదర్శి అవినీతికి పాల్పడినట్లు తేలడంతో కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గణేష్ గడ్డ దేవస్థానానికి ఈఓను నియమించాలి

సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు

పటాన్‌చెరు, జూలై 25,ప్రభాతవార్త: గణేష్ గడ్డ దేవస్థానానికి రెగ్యులర్ ఈఓను నియమించాలని సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి జి.వివేక్ వెంకట్ స్వామిని హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ... పారిశ్రామిక ప్రాంతంలోని రుద్రారం శివారులో గల గణేష్ గడ్డ దేవాలయం గత 20 సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు దర్శనం కోసం వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారన్నారు. ఇప్పటికే దేవాలయం విస్తరణ పనుల్లో భాగంగా రాజగోపురం పనులు కొనసాగుతున్నాయని, దేవాలయానికి రెగ్యులర్ ఈఓ లేకపోవడంతో దేవాలయ పనులలో పర్యవేక్షణ కరువైందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఇంచార్జ్ ఈఓ నెలకు ఒకసారి మాత్రమే దేవాలయాన్ని తమ విధుల నిర్వహణ కోసం వస్తున్నారని, నిత్యం వేలాదిమంది వచ్చే భక్తులు, అర్చకుల సమస్యలు వినేవారు కరువయ్యారని వాపోయారు. దేవాలయం 27 ఎకరాలలో విస్తరించి ఉన్నప్పటికీ పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. గత రెండు సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా స్వామివారి లడ్డు వేలం పాటలో పాడిన డబ్బులు నేటికీ గణేష్ దేవస్థానం హుండీలో జమ కాకపోవడం దారుణమన్నారు. లడ్డు వేలం పాటలో పాడిన డబ్బులు డిపాజిట్ చేయనివారిని ఏరకంగా పాలకమండలిలో స్థానం కల్పిస్తున్నారని ప్రశ్నించారు. 797, 798 సర్వే నెంబర్లలో దేవస్థానమునకు చెందిన నాలుగు ఎకరాల భూమిని సాయి సూర్య డెవలపర్స్ సంస్థ కబ్జా చేస్తున్న ప్రస్తుతమున్న ఈఓ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే రెవెన్యూ వారితో సమగ్రమైన సర్వే చేయించి గణేష్ దేవస్థానముకు సంబంధించిన నాలుగు ఎకరాల భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. గణేష్ దేవస్థానం అభివృద్ధికి అందుబాటులో ఉండి చూసుకునే రెగ్యులర్ ఈఓను నియమించాలని, భక్తులకు అసౌకర్యంగా ఉన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మంత్రిని ఈ సందర్భంగా కోరారు.

మంత్రి వివేక్‌ను కలిసి వినతి పత్రం అందిస్తున్న సిపిఎం పటాన్ చెరు ఏరియా కమిటీ

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టనివారి ఇళ్లు రద్దు చేయండి... సిద్దిపేట జిల్లా సమీక్ష సమావేశంలో కలెక్టర్ హైమావతి

హుస్నాబాద్ రూరల్, జూలై 25, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగే ప్రతీ అభివృద్ధి పనుల్లో అధికారులు వేగం పెంచాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఐఓసి కార్యాలయంలో హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయాశాఖల అధికారులతో స్థానిక ఆర్డీవో రాంమూర్తితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు మండలాలలో చేపడుతున్న ఎంజిఎన్ఆర్ఈజిఎస్, సిసిరోడ్లు, బిటి రోడ్లు, హెల్త్ సబ్‌సెంటర్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, రహదారుల నిర్మాణంతో పాటు పూర్తయిన పనులు, పూర్తికాని పనుల గురించి అడిగి తెలుపుకున్నారు. జాతీయ రహాదారి, నాలుగు వరుసల రహదారుల పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంబాలకు దగ్గరగా ఉన్న చెట్లను ఆయా శాఖల అధికారుల సమన్వయంతో తొలగించాలన్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. జరిగే ప్రతీ పనిలో నాణ్యత కలిగి ఉండేలా చూసుకోవాల్సిన బాద్యత అధికారులదే అని గుర్తు చేశారు. పట్టణంలోని 150 పడకల ఆసుపత్రి పనులను వెంటనే ప్రారంభించాలని, హుస్నాబాద్ మున్సిపాలిటీ, మండలాలలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులు కట్టుకోవడానికి సుముఖంగా లేకుంటే వారినుంచి లిఖిత పూర్వకంగా లెటర్ తీసుకుని వారి స్థానంలో అర్హులైన వారికి మంజూరు చేయాలన్నారు. గ్రౌండింగ్‌లో ఉన్న ఇళ్ల వివరాలు పంచాయతీ కార్యదర్శుల వద్ద కచ్చితంగా ఉండాలని ఇండ్లను త్వరగా పూర్తి చేపించే బాద్యత వారే తీసుకోవాలన్నారు. ఇక ఫర్టిలైజర్ దుఖాణాలలో నిర్వాహకులు స్టాక్ రిజిష్టర్‌ను మేయింటెన్ చేయాలని రైతులకు కావాల్సిన ఎరువుల విషయంలో సరిపడాల్సిన ఎరువులు మాత్రమే అందించాలన్నారు. వనమహోత్సవంలో జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ కచ్చితంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ భూముల్లో, జాతీయ రహదారికి ఇరువైపులా విద్యుత్ స్థంబాలకు దూరంగా మొక్కలు నాటాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకు ండా చర్యలు తీసుకోవాలని, నీళ్లు నిల్వ ఉండే ప్రాంతాలలో శానిటేషన్, బ్లీచింగ్, స్ప్రే, వాటర్ బాల్స్ లాంటివి చల్లి దోమలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

సమీక్ష సమావేశంలో నియోజకవర్గం లోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట, హుస్నా బాద్ మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

నీమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఝరాసంగం, జూలై 25, ప్రభాతవార్త:

జహీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు అవుతున్న నిమ్జ్‌కి సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని చిలపల్లి తండాలోని నిమ్జ్ భూములను కలెక్టర్ ప్రావీణ్య, అదనపుకలెక్టర్ మాధురి, నిమ్జ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిమ్జ్ భూముల మ్యాప్‌ను కలెక్టర్ వర్షంలో తడుస్తూ పరిశీలించారు. నిమ్జ్‌కు అవసరమై మిగతా భూమిని త్వరగా సేకరించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్‌డిఓ రాంరెడ్డి, రెవెన్యూ అధికారులతోకలిసి సమీక్ష నిర్వహించారు. ఫేస్-1లో 3240 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటివరకు 2888 ఎకరాలను స్వాధీనం చేసుకున్నట్లు, మిగిలిన సేకరణ త్వరగా చేయాలని, రైతులతో చర్చించి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలన్నారు. నిమ్జ్‌లో పరిశ్రమలు ఏర్పడితే నిరుద్యోగ సమస్య శాశ్వతంగా తొలగిపోతుందని ప్రజలకు సూచించారు.

బర్దిపూర్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్...

మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడీడు పిల్లలు, మధ్యలో విద్యను మానేసిన వారిని గుర్తించి పాఠశా లలో చేర్పించాలని అధికారులను అదేశించారు. పాఠ శాలల్లో తరగతి గదులను, పరిసరాలను, ఉపాధ్యా యుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై అరా తీశారు. పాఠశాలకు ప్రహరీగోడ లేకపోవడాన్ని కలెక్టర్ గమ నించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని ఉపాధ్యాయలకు సూచించారు.

వర్షంలో నీమ్స్ భూములను పరిశీలిస్తున్న కలెక్టర్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి(దౌల్తాబాద్) : దౌల్తాబాద్ మండల పరిధిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె.హైమావతి పర్యటించి ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ఎఎన్ఎం, స్వీపర్‌లు తప్ప ఎవరులేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు పట్టికను పరిశీలించి ఫిర్యాదు రాసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి విధులు సక్రమంగా నిర్వహించకుండా సమయానికి ఆసుపత్రికి రాని అందరిపై చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆమె పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులను పరిశీలించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల లభ్యతపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈపాస్ మిషన్ ఇతరత్రా వివరాలు సరిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరువులు పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఆమె వివిధశాఖల మండల అధికారులు ఉన్నారు.

పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల నిరసన

*** 240 మంది విద్యార్థులు-3కిలోల కందిపప్పు * పురుగుల పట్టిన భోజనం, నీళ్ల చారు**
*** బొమ్మారెడ్డిగూడెం ఆశ్రమ పాఠశాల వైనం**

చౌటకూరు, జూలై 25, ప్రభాతవార్త:

240 మంది విద్యార్థులకు 3కిలోల కందిపప్పు ఉడకపెట్టి భోజనానికి నీళ్ల చారు అందిస్తున్నారు. నీళ్ల చారు అన్నంలో కలుపుకుని తినలేక, గ్లాసులో పోసుకుని తాగలేక విద్యార్థులు శుక్రవారం ఆందోళనకు పూనుకున్న సంఘటన మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం చోటుచేసుకుంది. పురుగుల అన్నం, నీళ్ల చారుతో భోజనం చేయలేక నిత్యం అర్ధాకలితో అలమటిస్తున్నామని విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేవంటూ గత విద్యాసంత్సరంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేసిన విషయం పాఠకులకు విదితమే. విద్యార్థుల నిరసనకు స్పందించి సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు హామీ చేసినా నేటికీ అవి అమలుకు నోచుకోలేపోతున్నాయి. ఇంచార్జి మేట్రన్ శోభ అందుబాటులో ఉండరని, తమ బాధలు ఎవరితో చెప్పుకోవాలంటూ విద్యార్థులు ఆగ్రహానికి గురయ్యారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న గిరిజన సంక్షేమశాఖ ఇంచార్జి జిల్లా అధికారి అఖిలేష్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి, ఎంపిడిఓ శంకర్ పాఠశాలను సందర్శించి ఆందోళనచేస్తున్న విద్యార్థులను సముదాయించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరయ్యయని, కాంట్రాక్టర్ ముందుకు రాక పోవడంతో పనులు కావడం లేదని అధికారి అఖిలేష్‌రెడ్డి తెలిపారు.

వసతి గృహంలో 200 మంది విద్యార్థులు ఉండాలని, 240 మంది విద్యార్థులు ఉంటుండటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. విద్యార్థులందరికి మౌలిక వసతులు కల్పించి, పురుగులు పట్టిన బియ్యాన్ని పౌర సరఫరాల శాఖకు పంపిస్తామని అఖిలేష్‌రెడ్డి పేర్కొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి వసంత కుమారి, ఎంపిడిఓ శంకర్

చెరువులు, కుంటల వద్ద

ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

ఎస్పీ పరితోష్‌పంకజ్

మునిపల్లి, జూలై 25(ప్రభాతవార్త): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా చెరువులు, కుంటలవద్ద ప్రమాద సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పోలీసు సిబ్బందికి సూచించారు. శుక్రవారం మునిపల్లి పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్ పరిశుభ్రత, రికార్డుల మెయింటెనెన్స్‌ను పరిశీలించారు. అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. లాంగ్ పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇన్వెస్టిగేషన్‌లో ఎలాంటి సందేహాలున్నా సపోర్ట్ సెంటర్‌లను వినియోగించుకోవాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాంకే తికతను తెలుసుకోవాలని సూచించారు. ఆయా వర్టికల్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని అన్నారు. సిబ్బంది అధికారులు పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్, పెట్రోల్లింగ్ అధికారులు విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. మన చుట్టూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాల గురించి కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నేరాల నివారణకు, జరిగిన నేరాలను చేధించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రమాద అంచున ఉన్న చెరువులు, కుంటల వద్దకు ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని యస్‌హెచ్‌ఒకు సూచనలు చేశారు.

హాఫ్ మారథాన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : ఎసిపి

హాఫ్ మారథాన్ టీషర్టును ఆవిష్కరిస్తున్న ఎసిపి రవీందర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, జూలై 25, ప్రభాతవార్త : సిద్దిపేట సమీపంలోని రంగనాయకసాగర్ రిజర్వాయర్ కట్టపై ఈనెల 27న నిర్వహించే హాఫ్ మారథాన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సిద్దిపేట ఎసిపి రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేట పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం 27న నిర్వహించే హాఫ్‌మారథాన్ టీషర్ట్‌ను సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజుతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. సిద్దిపేటలో హాఫ్ మారథాన్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో రన్నింగ్, వాకింగ్, యోగ భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. డ్రగ్స్, గంజాయి ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం, ఆకుల పాండు రంగం, బబ్బురు రాజు, రంగధాంపల్లి శ్రీను, రమణారావు, తిప్పర్తి భాస్కరచారి, గరిపల్లి శ్రీనివాస్, రాజు, రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు నిమ్మ కృష్ణారెడ్డి, రమేష్, అశోక్, రాజిరెడ్డి, హరికృష్ణ, గోపాల్, శ్రావణ్, లింగారెడ్డి, వీరన్న తదితరులు పాలొన్నారు.

బొమ్మారెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెన్షన్

చౌటకూర్, జూలై 25 (ప్రభాతవార్త):

మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ శోభను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సంక్షేమ అధికారి అఖిలేష్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు బియ్యం శుభ్రం చేయకుండా, వంటలు చేసి వడ్డించడం, విద్యార్థులు తినే అన్నంలో పురుగులు వస్తున్నట్లు విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడంతో విచారణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. విధుల పట్ల నిరక్ష్యంగా వార్డెన్ శోభ వ్యవహరిస్తున్నట్లు తేలడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డెన్న్ సస్పెండ్ చేస్తూ ఉత ర్వులు జారీ చేసినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సంక్షేమ అధికారి అఖిలేష్‌రెడ్డి తెలిపారు.

ఎండు గంజాయి పట్టివేత

మునిపల్లి, జూలై 25 (ప్రభాతవార్త): మునిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని కంకోల్ టోల్‌ప్లాజా వద్ద ఎండు గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారినుంచి ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు మునిపల్లి పోలీసులు తెలిపారు. జహీరాబాదు నుంచి హైదరాబాదుకు ఇద్దరు వ్యక్తులు గంజాయి తరలిస్తున్నట్టు సమాచారం అందకున్న కొండాపూర్ ఎస్సై సోమేశ్వరీ అధ్వర్యంలో పోలీసు సిబ్బంది శుక్రవారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టగా కొండాపూర్ మండలం గారకుర్తికి చెందిన వెంకనోళ్ల వెంకట్‌రెడ్డి, రాయికోడ్ మండలానికి చెందిన నాగన్పల్లికి చెందిన వడ్డె నర్సిములు హిరో స్పెల్లండర్, పోలో కారులలో 1కిలో250 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైందన్నారు. వారినుంచి 1250 గ్రాముల ఎండు గంజాయితో పాటు రూ. 9500 నగదు, ఒక హిరో స్పెల్లండర్, పోలో కారును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసినట్టు ఎస్సై సోమేవ్వరీ పేర్కొన్నారు.

ఇటుక ట్రాక్టర్ల సీజ్

చిన్నశంకరంపేట, జూలై 25,ప్రభాతవార్త: చిన్నశంకరంపేటలో ఎటువంటి అనుమతి లేకుండా ఇటుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు మైనింగ్ ఆర్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఇటుక బట్టిలవద్ద దాడులు నిర్వహించి, ఇటుకను తీసుకోని వెళ్తున్న మూడు ట్రాక్టర్‌లకు రూ.20వేల చొప్పున జరిమాన విదించినట్లు ఆయన తెలిపారు. అనుమతి లేకుండా ఇటుక బట్టీలు నిర్వహించిన, ఇటుకను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

ఇటుక ట్రాక్టర్ల సీజ్

'మంజీరా' విద్యార్థి బాసర ట్రిపుల్ ఐటికి ఎంపిక

బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 25, ప్రభాతవార్త:
రామాయంపేట పట్టణంలోని మంజీర విద్యాలయంకు చెందిన విద్యార్థి బి.నేతాజీ రెడ్డి ట్రిపుల్ ఐటీ బాసరకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవి, ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికకావడం అభినందనీయమన్నారు. అతనిని శాలువా కప్పి అభినందించారు. విద్యార్థి కష్టపడి చదివి మరిన్ని ఉన్నశిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సుభాష్‌రావు

మనూర్, జూలై 25, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకున్న తమను పార్టీ, పాలకులు పట్టించుకోవడం లేదంటూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి సుభాష్‌రావు శుక్రవారం రాజీనామ చేశారు. తనపై నమ్మకంతో గత 10సంవత్సరాలుగా తనను మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బిఆర్ఎస్‌లోకి సహకార సంఘం సభ్యులు



హరీష్‌రావుసమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న సొసైటీసంఘం సభ్యులు

చిన్నశంకరంపేట, జూలై 25, ప్రభాతవార్త:
మండల పరిధి మడూర్ సహకార సంఘం సభ్యులు శుక్రవారం మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. మడూర్ సహకార సంఘం వైస్ చైర్మన్ యాదగిరి, డెరెక్టర్లు శ్రీశైలం, విఠల్‌లు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో భాగ్యనగరంలోని మాజీమంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కుమార్‌గౌడ్, లావణ్య, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలి

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చిన్నశంకరంపేట, జూలై 25, ప్రభాతవార్త:
పొగాకు సంబంధిత ఉత్పత్తుల వినియోగానికి దూరంగా ఉండాలని మిర్జాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పవేణి సూచించారు. శుక్రవారం మండల పరిధి మిర్జాపల్లిలో మిర్జాపల్లిలో పొగాకు వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ యువత పొగాకుకు, మద్యానికి బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థి దశలోనే పొగాకు వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, నష్టాల గురించి వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సొసైటీ సేవలు అమోఘం...

-నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్..

మాట్లాడుతున్న నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్

పాపన్నపేట, జూలై 25, ప్రభాతవార్త:
కొత్తపల్లి రైతుసేవా సహకారసంఘం ఎంతో అభివృద్ధిపథాన నడుస్తుందని, ఆసొసైటీని మరింత అభివృద్ధివైపు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ (సిజిఎం) ఉదయభాస్కర్ వెల్లడించారు. ఆయన శుక్రవారం పాపన్నపేట మండలపరిధిలోని కొత్తపల్లి సొసైటీని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ తోకలిసి పరిశీలించారు. ఈసందర్భంగా సిజిఎం ఉదయభాస్కర్ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధిపథాన పయనిస్తుందని పేర్కొన్నారు. 23, 24వ సంవత్సరానికి గాను సొసైటీ లాభాల్లో కొంతమేర షేర్లను (లాభాల్ని) రైతులకు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. అలాగే 25వ సంవత్సరం కూడా 10 శాతం లాభాన్ని రైతులకు ఇవ్వనుండడం మంచి పరిణామం అని పేర్కొన్నారు. అలాగే సొసైటీ పరిధిలో పెట్రోల్ పంపు, ఫర్టిలైజర్ షాప్, గోడౌన్, సీడ్ ప్లాంట్, వాటర్ ప్లాంట్, ఏర్పాటు చేసి రైతులకు ఎన్నో సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన అభినందించారు. అలాగే సొసైటీ పరిధిలో పెట్రోల్ పంపు, ఫర్టిలైజర్ షాప్, గోడౌన్, సీడ్ ప్లాంట్, వాటర్‌ప్లాంట్, ఏర్పాటుచేసి రైతులకు ఎన్నోసేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన అభినందించారు. అలాగే సొసైటీ పరిధిలో గానుగ ఏర్పాటు చేస్తే రైతులకు మంచి నూనె అందించే అవకాశం ఉంటుందని సూచించారు. అనంతరం డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీ క్రాప్ లోన్ కాకుండా ఎల్‌టి లోన్లు ఇచ్చి రైతులను అభివృద్ధి వైపు నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రమేష్, సిఈవో వెంకటేశ్వర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన వికలాంగులు

వట్‌పల్లి, జూలై 25, ప్రభాతవార్త:
వట్‌పల్లి ఎస్ఐని వికలాంగులు సన్మానము చేయడం జరిగింది. ఎన్‌పిఆర్‌డి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్‌నాయక్, వట్టిపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఖలీల్‌మియా, జనరల్ సెక్రెటరీ నర్సింలు, కోశాధికారి అఖిల్ సలహాదారుడు, జయరాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు

-ఎమ్మెల్యే సునీతారెడ్డి

రేషన్‌కార్డులు అందజేస్తన్న ఎమ్మల్యే సునితారెడ్డి,కలెక్టర్ రాహుల్‌రాజ్

కొల్చారం, జూలై 25, ప్రభాతవార్త:
కొల్చారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లు హాజరై లబ్ధిదారులకు కార్డులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఒక గుర్తింపుగా పని చేస్తుందని గత ప్రభుత్వంలో ఆరు లక్షల 80 వేల కొత్త కార్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కొల్చారం మండలంలో నూతనంగా 1772 కొత్త కార్డులు మంజూరు అయ్యాయని అందులో 1388 కొత్త కార్డులు కాగా 384 అదనపు కుటుంబ సభ్యుల కార్డులు వచ్చాయని తెలిపారు వాన కాలంలో రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు అలాగే కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 9969 కొత్త కార్డులు మంజూరు అయ్యాయని 31,000 అదనపు కుటుంబ సభ్యులను కార్డులో జాయినింగ్ చేయడం జరిగిందని అన్నారు కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మైపాల్ రెడ్డి, డి.ఎస్.ఓ నిత్యానందం, తాసిల్దార్ శ్రీనివాస్ చారి, ఆర్ ఐ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధి కుంటుపడింది..

ప్రతి వార్డులో మిషన్‌భగీరథ పైప్లైన్ పనులు పూర్తి చేస్తాం..

-టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు

మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 25, ప్రభాతవార్త:
గడిచిన పదేళ్లలో రామాయంపేట పట్టణంలోని దాదాపు అన్ని వార్డులలో పనులు లేక అభివృద్ధి కుంటుపడిందని, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపడతామని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు అన్నారు. శుక్రవారం ఐదవవార్డు పరిధిలోని మంజీరా స్కూల్ వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు రాని వార్డులకు తప్పనిసరిగా తాగునీరు అందించాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావ్ చెప్పడం జరిగిందని అందులో భాగంగానే రామాయంపేటలో పలువార్డుల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కాని కాలనీలకు పైప్‌లైన్ మరమతు పనులు చేయించి, అందరికీ మిషన్ భగీరథ నీళ్లు అందేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు. ఎక్కడా కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే రోహిత్‌రావ్ కృషి చేస్తున్నారని అన్నారు. ఆకాలనీలో గత పదిసంవత్సరాలుగా నీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు వచ్చినా ఎవరూ కూడా పట్టించుకోలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించడం పట్ల కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ఈకార్యక్రమంలో 5వ వార్డుకమిటీ అధ్యక్షుడు రేవెల్లి వినయ్‌సాగర్, సీనియర్ నాయకులు చింతల స్వామి, ఎనిశెట్టి అశోక్, పోచమ్మల అశ్వినీ శ్రీనివాస్, దారం సంతోష్, కాలనీ పెద్దలు చిలుక ఎల్లయ్య, కరెంట్ గణేష్, ఎనిశెట్టి ఆంజనేయులు, శీలం నరసింహారెడ్డి, పటేరి రవీందర్, ఎనిశెట్టి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ మాతా ఆలయంలో లలితాసహస్ర పారాయణం

నర్సాపూర్, జూలై 25, ప్రభాతవార్త:
నర్సాపూర్ పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీమాత ఆలయంలో శ్రావణ మాసం ప్రారంభమయిన సందర్భంగా శ్రావణ మొదటి శుక్రవారం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీమాతకు ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అందరు మహిళలు కలిసి ఈ ఆలయంలో లలితా సహస్ర పారాయణం, అష్టలక్ష్మి స్తోత్రాలు జపించడం జరిగింది. ఈమేరకు శ్రావణ మాసం సందర్భంగా అందరు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీమాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో జరిగిన న్యాయ సమ్మేళనంలో పాల్గొన్న ఆంజనేయులు గౌడ్

నర్సాపూర్ జూలై 25, ప్రభాతవార్త:
న్యూఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో ఓబిసి భాగిదారి న్యాయ సమ్మేళనం నిర్వహించగా, ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ హాజరు కాగా తెలంగాణ రాష్ట్రం నుంచి టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరు కాగా వారితోపాటు మెదక్‌జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ ఓబిసి భాగిదారి న్యాయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

కొండాపూర్, జూలై 25, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మనసాన్పల్లి అప్పర్ ప్రైమరీ స్కూల్లో శుక్రవారం మండల అధికారి ఎం.సత్తయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల హాజర్ రిజిస్టర్ అదేవిధంగా వాళ్ళ హోంవర్క్ నోట్స్ పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించారా, అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం సరఫరా చేయబడుతుందా, ఆహారము శుద్ధిగానే ఉందా మొదలైన పాఠశాలకు సంబంధించిన వివరాలన్నీ అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా రెండు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించడం, మొదటి సెంటర్లో 12మంది పిల్లలు, రెండవ సెంటర్లో 17మంది పిల్లలు హాజరైనట్టు గుర్తించారు. పిల్లలకు కావలసిన నోటు పుస్తకాలు, చదవడానికి కథల పుస్తకాలు, అలాగే వాళ్ళకు అక్షరాలు నేర్పడానికి టీచర్లు చార్ట్స్ తయారు చేసి గోడకు అందంగా అతికించారు. పిల్లలకు ఐడెంటిటీ కార్డ్స్ ప్రొఫైల్ బ్యాగ్‌లు తయారు చేసి, వారికి సంబంధించిన పుస్తకాలు చదువుకునే మెటీరియల్ అందులో వేసి, రోజూ వాటిని ఉపయోగించుకునే సౌకర్యం కల్పించారు. భోజనము మెనూ ప్రకారం తయారుచేసి, పిల్లలకు అందివ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమములో అంగన్‌వాడీ టీచర్లు టి.శ్రీలత, హెచ్.అండాలు, పంచాయతీ కార్యదర్శులు నవీన్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ మల్లేశం పాల్గొన్నారు.

ఐలా పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

-ఐలా ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన

ప్రతినిధులతో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్‌చెరు, జూలై 25, ప్రభాతవార్త:
పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని పటాన్‌చెరు శాసనసభ్యులు మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు ఐలా ప్రతినిధులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులతో కలిసి పటాన్‌చెరు పట్టణ పరిధిలోని ఐలా పారిశ్రామికవాడలో పర్యటించారు. ప్రధానంగా పరిశ్రమలకు తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో ఈదురు గాలుల మూలంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం మూలంగా విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయని, నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పారిశ్రామికవాడలో నూతన విద్యుత్ లైన్లతోపాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా లైన్లు ఏర్పాటుచేయాలని ట్రాన్స్‌కో డిఈ భాస్కర్ రావును ఆదేశించారు. అతిత్వరలో హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పారిశ్రామికవేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాదగిరియాదవ్, ఐలా చైర్మన్ సుధీర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ డిఈ భాస్కరరావు, ఐలా ప్రతినిధులు రంజిత్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

పటాన్‌చెరు, జూలై 25, ప్రభాతవార్త:
నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం భానూరుగ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం 2లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతిపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, పాండు, కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాయిలాలకు తెరలేపిన కౌన్సిలర్ భర్త...?

☛ మున్సిపల్ ఎన్నికలకంటే ముందుగానే కోడై కూస్తున్న వైనం ☛ ముక్కున వేలేసుకుంటున్న పట్టణ ప్రజలు

కౌన్సిలర్ భర్తనసామాజిక మాధ్యమంలో స్కూటీలు అందజేసినట్లు పోస్టుచేసిన దృశ్యం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
ఆలూలేదు చూలూలేదు కొడుకుపేరు సోమలింగం అన్నట్లుగా సిద్దిపేట మున్సిపాలిటీలో ఓ కౌన్సిలర్ భర్త ముందుగానే కోడైకూస్తున్నట్లు తెలుస్తుంది. సిద్దిపేట మున్సిపల్ ఎన్నికలనిర్వహణకు దాదాపుగా 8నెలల సమయం ఉన్నప్పటికీ ఆకౌన్సిలర్ భర్త ప్రలోభాలకు తెరలేపి వార్డులోని యువనాయకులతోపాటు ప్రధాననాయకులకు తాయిలాల కింద స్కూటీలను అందిస్తున్నట్లు తెలుస్తుంది. సదరు నాయకుని అనుచరుల సిబిల్ స్కోర్ ఆధారంగా నూతన వాహనం కొనుగోలు సమయంలో మొదట చెల్లించే డౌన్ పేమెంట్ మొత్తాన్ని చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది. తదుపరి డబ్బులను వాయిదాల పద్ధతిన చెల్లించుకోవాలని సూచిస్తున్నట్లు ఆనోటా ఈనోటా బయటపడడంతో సిద్దిపేట మున్సిపల్ చర్చనీయాంశంగా మారింది. ఈ కౌన్సిలర్ భర్త 2021 ఏప్రిల్‌లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం మూడునెలల ముందుగానే ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారని వార్తలు వినిపించిన విషయం తెలిసిందే! ఈసారి మాత్రం కౌన్సిలర్ భర్త 8నెలల ముందుగానే ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ప్రలోభాలకు తెరలేపినట్లు విశ్వనీయవర్గాల సమాచారం. కౌన్సిలర్ భర్త తిరిగి మళ్లీ వార్డులో గెలుపొందడానికి ప్రలోభాలకు తెరలేపడంతో ఇతర వార్డులలోని కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. కౌన్సిలర్ భర్త వ్యవహరిస్తున్న తీరుపై మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని కలలు కంటున్న నాయకులు మాత్రం అసహనం వ్యక్తంచేస్తున్నారు. 8నెలల ముందుగానే ప్రలోభాలకు తెరలేపితే అశావహుల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. మొత్తంమీద కౌన్సిలర్ భర్త చూపిస్తున్న ప్రలోభాలు మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారాయని చెప్పక తప్పదు. సదరు కౌన్సిలర్ భర్త సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసుకోవడం కొసమెరుపు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఎదగాలి

-కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్, జూలై 24, ప్రభాతవార్త:
నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి అవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాగునీటి కోసం విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఈ మినీఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులకు శాశ్వతంగా తాగునీటి సౌకర్యం కలిగిందన్నారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థులు మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యార్థులు తాగునీటి సమస్యతో బాధపడుతుండే వారన్నారు. ఈమేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవుల రాజిరెడ్డి ఈ మినీఆర్వో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేసినందున కళాశాలలో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయిందని అన్నారు. ఈసందర్భంగా ఆవుల రాజిరెడ్డికి అధ్యాపకులు విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషాచారి, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, నాయకులు కుమ్మరి నగేష్, హబీబ్‌ఖాన్, సుధీర్‌కుమార్‌గౌడ్, వెంకట్రామిరెడ్డి, హకీమ్, రవి శంకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బివిఆర్ఐటిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం విజయవంతం

నర్సాపూర్, జూలై 25, ప్రభాతవార్త:
నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18న అప్లికేషన్ ఆఫ్ జిఐఎస్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ అనే అంశంపై వారంరోజుల పాటు ఈ నెల 24 వరకు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం గురువారం విజయవంతంగా ముగిసింది. ఈముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఐటి హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ బివిఎన్ ఫణీంద్ర హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జిఐఎస్ ఇన్ వాటర్ రిసోర్సెస్ జల వనరులలో జిఐఎస్ వినియోగం అని అంశంపై ప్రసంగించారు. ఇందులో పలు ఆసక్తికరమైన విషయాలను ఆయన క్లుప్తంగా వివరించారు. ఈ మేరకు ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడింది. ఈ సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు ప్రొఫెసర్ ఫణీంద్రను శాలువాతో సత్కరించారు. ఈముగింపు కార్యక్రమంలో బివిఆర్ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్‌దూబే, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కృష్ణా రావు, మెకానికల్ విభాగానికి చెందిన డాక్టర్ మురళీకృష్ణ, మేనేజర్ బాపిరాజు, ఎవో సురేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్

నర్సాపూర్, జూలై 25, ప్రభాతవార్త:
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ సూచించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్‌మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో పలు వార్డుల్లో దోమల నిర్మూలన, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈమేరకు పలు కాలనీలో ఫాగింగ్ చేయడం, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయడంవంటి పనులతోపాటు పరిసరాలన్నీ పరిశుభ్రంచేశారు. అంతేగాక ఇండ్లలో నిల్వ ఉన్న నీరంతా తొలగింపచేశారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్‌వ్యాధులు రాకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి లోగల డ్రమ్ముల్లో ఇతరపాత్రలో నీరునిల్వకుండా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ప్రజలందరూ పారిశుధ్యంపై అవగాహన పెంచుకొని పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయనసూచించారు. కార్యక్రమంలో మున్సిపల్‌శానిటరీ ఇన్స్పెక్టర్‌తోపాటు వార్డు అధికారులు శైలజ, ఉదయ్‌కుమార్, మల్లేష్, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, వార్డుప్రజలు పాల్గొన్నారు.

వికలాంగుల ఆసరా పెన్షన్‌దారుల మహాగర్జనసభను విజయవంతంచేయాలి

బెజ్జంకి, జూలై 25, ప్రభాతవార్త:
హైదారాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో ఆగస్టు 13న జరిగే వికలాంగుల చేయూత, ఆసరా పెన్షన్‌దారుల మహాగర్జన సభకు మండల పరిధిలోని ఆయా గ్రామాల పెన్షన్ దారులు వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాం పిలుపునిచ్చారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కార్యవర్గ

సంపూర్ణంగా బంద్ నిర్వహించిన దుకాణాదారులు

చేర్యాల పట్టణ బంద్ సంపూర్ణం

చేర్యాల, జూలై 25,ప్రభాతవార్త : చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ జేఏసి ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్‌ను పట్టణ వాణిజ్య, వ్యాపార ఇతర సంఘాల నాయకులు సంపూర్ణంగా బంద్ నిర్వహించి మద్దతు తెలిపారు. శుక్రవారం జేఏసి నాయకులు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రోడ్లపై పాదయాత్ర నిర్వహిస్తూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ రామగళ్ళ పరమేశ్వర్, నాయకులు అందె అశోక్, అందె బీరన్న, కత్తుల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్, సిఐలకు సన్మానం

సిఐ రవికుమార్‌ను సన్మానిస్తున్న ఎన్‌సి.సంతోష్

గజ్వేల్ టౌన్, జులై 25 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణను, గజ్వేల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్‌ను శుక్రవారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, నాయకులు తోట బిక్షపతి, వాసవీ మాత ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు అత్తెల్లి నాగేంద్ర, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షుడు తోకల విష్ణువర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి బొజ్జ రవి, పట్టణ ట్రెజరర్ కొమురవెల్లి ప్రవీణ్, మనం ఫౌండేషన్ మాజీ అధ్యక్షుడు ఉత్తునూరి సంపత్, సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ స్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రమేష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు సతీష్, బాలేష్, నరేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన సయ్యద్ బాబా

గజ్వేల్ టౌన్, జులై 25 (ప్రభాతవార్త):

మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న సయ్యద్ బాబా

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణను శుక్రవారం ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వంటేరు మల్లారెడ్డి, పెద్దూరి యాదగిరి, దండు స్వామి తదితరులు పాల్గొన్నారు.

పిల్లాడిని ఇవ్వాలని బిక్షాటన చేస్తున్న మహిళను

బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తులు

మహిళ నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసుల దృశ్యం

హుస్నాబాద్ రూరల్, జూలై 25. ప్రభాతవార్త: పట్టణంలోని తెలంగాణ కాంప్లెక్స్‌లో చిన్నబాబును ఎత్తుకుని బిక్షాటనచేస్తున్న మహిళకు రూ. 500 ఇచ్చి తన బిడ్డను ఇవ్వాలని గుర్తు తెలియని వ్యక్తులు బెదిరంచారని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం బిక్షాటన చేసుకుంటున్న మహిళ వద్దకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి 500 ఇస్తాం నీ బిడ్డను మాకు ఇవ్వమని బెదిరించారు. దీంతో ఆమె బయాందోళనకు గురై బస్టాండ్‌కు పరుగులుతీసి రోదిస్తూ ఆర్టీసీ సెక్యూరిటీ వెంకటేష్‌కు సమాచారం ఇచ్చింది. విషయం తెలుసుకున్న వెంకటేష్ బ్లూకోర్ట్ విధులు నిర్వహించే పోలీసుకు సమాచారం అందించాడు. అక్కడకు చేరుకున్న బ్లూకోర్టు సిబ్బంది గద్ద సంపత్, కుమార్ మహిళ చెప్పిన విషయాలను నోట్ చేసుకుని వారి గ్రామం తరిగొప్పులకు వెళ్లే బస్సును ఎక్కించి విషయం స్థానిక ఎస్ఐ లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బాధిత మహిళ వారి గ్రామానికి చేరుకునేవరకు ఎస్ఐ వారిని మానిటరింగ్ చేశారు. ఈ విషయంలో సమగ్ర విచారణ చేస్తున్నాట్లు పోలీసులు తెలిపారు.

శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండొద్దు

హుస్నాబాద్ రూరల్, జూలై 25, ప్రభాతవార్త : శిథిలావస్థకు చేరిన ఇండ్లల్లో ప్రజలు ఉండవద్దని మున్సిపల్ కమిషనర్ తాటి మల్లిఖార్జున్‌గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసర సమయంలో తప్పితే భయటకు రావొద్దని, శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న ప్రజలు వెంటనే ఆ ఇంట్లో నుండి సురక్షిత ప్రాంతాలకు వెల్లాలని సూచించారు. కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలో కూలిపోయే స్థితిలో ఉన్న 74 ఇండ్లకు మున్సిపల్ అధికారులు నోటీసులు అందించారు. పట్టణ ప్రజలకు వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఎమర్జెన్సీ కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా 7337347610 వెంటనే ఫోన్ ద్వార సమాచారం అందించాలని వారు సూచించారు.

శిథిలావస్థకు చేరిన ఇండ్ల యజమానులకు నోటీసులు ఇస్తున్న మున్సిపల్ అధికారులు

మీరు బాగుంటేనే ఊరు బాగుంటుంది

చేర్యాల, జూలై 25,ప్రభాతవార్త : మీరు బాగుంటేనే ఊరంతా బాగుంటుందని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్‌వాల్ అన్నారు. శుక్రవారం చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి హెల్త్, శానిటెషన్ కిట్స్ ఆమె అందించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వారంలో రెండు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, ప్రతి ఇంటిని శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఇంటి పరిసరాల్లో ఎక్కడైన నీరు నిల్వ ఉంటే తొలగించి అంటు వ్యాధులు వ్యాపించకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మున్సిపల్ సిబ్బంది విధులు నిర్వర్తించే సమయంలో కాళ్లకు షూలు, చేతులకు గ్లౌస్‌లు వేసుకుని పనిచేయాలని సూచించారు. అలాగే ఆరోగ్యాలను కాపాడుకోవాలని చెప్పారు. అనంతరం పట్టణంలోని 3వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి నిర్మాణదారులకు ఇసుక అందే విధంగా చూడాలని ఆదేశించారు. అమృత్-2లో భాగంగా 3వ వార్డులో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలన్నారు. చేర్యాల పెద్ద చెరువు కట్టపై నాటిన మొక్కలను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద చెరువు కట్టపై మొక్కలను నాటి, కుడి చెరువు బతుకమ్మ కుంట వద్ద ఉన్న నర్సరీని పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ నాగేందర్, తహసీల్దార్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ గరీమా అగర్‌వాల్

హెల్త్, శానిటెషన్ కిట్స్ అందజేస్తున్న అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

పొలంలో నాటు వేస్తున్న విద్యార్థులు

పొలంలో నాటు వేసిన విద్యార్థులు

హుస్నాబాద్ రూరల్, జూలై 25, ప్రభాతవార్త : రైతుల కష్టం విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ప్రతీ సంవత్సరం విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెల్లడం జరుగుతుందని పాఠశాల చైర్మెన్, ప్రధానోపాధ్యాయులు బుర్ర రాజేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులను వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రైతులు పంటలు ఎలా సాగు చేస్తారు, నాటు వేసేవిధానం, వారి కష్టాలను దగ్గరుండి చూపించారు. అనంతరం విద్యార్థులతో నాటు వేయించారు. ప్రధానోపాధ్యాయులు రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు నాలుగు డోగల మద్య చదువు కోవడం వల్ల వారి తల్లితండ్రులు పడే కష్టం వారికి తెలియడం లేదని, విద్యార్థుల చదువులతో పాటు కుటుంబ పోషన కోసం తల్లితండ్రుల కష్టం తెలియజేయాలని ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాలలో మూడు రోజుల క్రితం తయారు చేసిన విత్తన బంతులను విద్యార్థులతో కలిసి అడవి ప్రాంతంలో చల్లారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్, ఉపాధ్యాయులతో పాటు తదితరులు ఉన్నారు.

భద్రకాళి సమేత స్వామి ఆలయంలో

శ్రావణమాసం పూజలు

ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి

గుమ్మడిదల జూలై 25(ప్రభాతవార్త) : వీరన్న గూడెం వార్డులో కొలువై ఉన్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా అర్చకులు సిబ్బంది పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రావణ మాసం మొదటి రోజు బొంతపల్లి శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి శశిధర్, లక్ష బిల్వార్చన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో సంగారెడ్డి,సదాశివపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాలలో వీరభద్ర స్వామి ఆలయం కూడా ఉందని అన్నారు. కొన్ని సంవత్సరాలు చరిత్ర కలిగిన దేవస్థానం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్,శ్రీనివాసరెడ్డి,గణేష్, వినోద్, గిద్దె రాజు,కుమార్ గౌడ్, ఇప్ప వినోద్, ఆలయ అర్చకులు నరేష్, పంతులు,చందు పంతులు, గౌరీ పంతులు సోమయ్య ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెడు అలవాట్లతో జీవితాలను పాడు చేసుకోవొద్దు

రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్

నంగునూర్, జూలై 25, ప్రభాతవార్త : చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకొవొద్దని రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై దృష్టిసారించాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు.డగ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం దాసరి సుధాకర్, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్‌రెడ్డి, సత్తయ్య, గోవర్ధన్, ఆదిరాల సాయినాథ్ శర్మ, రాజయ్య, రాజు, సిద్దిపేట షీ టీమ్ బృందం, ఎఎస్ఐ కిషన్, హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, రజని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మంద కుమార్

వికలాంగులకు పెన్షన్లు పెంచాలి

-ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్

గజ్వేల్ టౌన్, జూలై 25 (ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులకు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్లను రూ.4వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని మార్కెట్‌యార్డు హాల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన దివ్యాంగుల, చేయూత పెన్షన్‌దారుల సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కుమార్ హాజరై మాట్లాడారు. పెన్షన్ దారులకు పెన్షన్ పెంచుతామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పెన్షన్లు పెంచకపోవడం దారుణమన్నారు. పెన్షన్‌దారులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే పెన్షన్‌దారుల మహా గర్జనను విజయవంతం చేయడం కోసం ఆగస్టు 3వ తేదీన గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల చేయూత పెన్షన్‌దారుల జిల్లా మహాసభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్న మహాసభకు ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్‌దారులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కో-ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముక్కపల్లి రాజు, ఎంఎస్పీ సీనియర్ నాయకులు మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగె మహేష్, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీహరి సింధు, కుకునూర్‌పల్లి, జగదేవ్‌పూర్, రాయపోల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కిషన్, పోసానిపల్లి రాజు, అయ్యంగారి రవి, ఎంఎస్పీ సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, టిజిడిజెఏసి జిల్లా కోశాధికారి గూడూరి బాబు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ముక్కపల్లి కనకరాజు, విహెచ్‌పిఎస్, టిజిడిజేఏసి నాయకులు సత్తయ్య, గడ్డమీది లక్ష్మినర్సయ్య, షాదుల్‌మియా, దూలం కుమార్, ఉప్పలయ్య, దేవిక, చంద్రకళ, పద్మ, బాలమణి, మల్లయ్య, లక్ష్మారెడ్డి, నర్సింలు, స్వామి, రాజు, సంతోష్, నర్సింలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు అందచేసిన ఎమ్మెల్యే

మనూర్, జూలై 25, ప్రభాతవార్త: మండలానికి మంజూరైన 324 కొత్త రేషన్‌కార్డులను లబ్దిదారులకు శుక్రవారం మండల కేంద్రమైన మనూర్‌లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను విస్మరించి పాలన సాగించిందని, 10 ఏండ్ల పాలనలో పేదలకు ఏ ఒక్కరికి రేషన్‌కార్డులు మంజూరు చేసిన పాపనపోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిన్నర సంవత్సరంలోనే ధరఖాస్తులు చేసుకున్న అర్హులందరికి రేషన్ కార్డులు అందచేసిన ఘనత ముఖ్య మంత్రి ఎనముల రేవంత్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ధరఖాస్తులు చేసుకున్న అర్హులందరికి మారు రేషన్‌కార్డులు మంజూరు అవుతాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఇప్పుడు రేవంత్‌రెడ్డి హయాంలోనే పేద ప్రజలకు రేషన్ కార్డులు అందించారని గుర్తు చేశారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఖాజా మైనోద్దిన్, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బిరదర్ దత్తు, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

మనూర్‌లో రేషన్ కార్డులను అందచేస్తున్న ఎమ్మెల్యే

డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డిపై దుష్ప్రచారం చేస్తే ఊరుకోం

మర్కుక్, జూలై 25(ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తే ఊరుకోమని వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలుయాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరకుంటలో వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మాటలను ఎడిట్ చేసి కొందరు ప్రతిపక్ష నాయకులు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. తూంకుంట నర్సారెడ్డి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎదగడంతో పాటు ఎమ్మెల్యేగా ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి అని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా నేతగా మంచి గుర్తింపు తెచ్చుకొని అనునిత్యం ప్రజా సేవలో నిమగ్నమైన మా నాయకుడు నర్సారెడ్డిని విమర్శించే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకులకు నర్సారెడ్డిని విమర్శించే నైతికహక్కు లేదని, ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతమైతే ఊరుకోబోమని హెచ్చరించారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ప్రభు, నాయకులు పత్తి ఆంజనే యులు, మంతూరి సత్యనారాయణ, బొల్లబోయిన కుమార్, రవిగౌడ్, ప్రసాద్, బాబు, రాజు, యాదగిరి, పరమేష్, బక్కల కిష్టయ్య, బాలయ్య, బాల్‌చంద్రం, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బిజెపి మండల కమిటీ ఎన్నిక

చేర్యాల, జూలై 25,ప్రభాతవార్త : బీజేపి మండల కమిటిని మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రం, జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ సూచనమేరకు వడ్లకొండ సంజీవులు ఆధ్వర్యంలో మండల కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా తౌట బాలరాజు, ఉపాధ్యక్షులుగా అనుముల సిద్దారెడ్డి, బయ్యారపు యాదగిరి, కేతోజు చంద్రశేఖరచారి, ఉత్కం భానుచందర్‌గౌడ్, కార్యదర్శి కాలి కృష్ణమూర్తి, బర్మ శ్రీనివాస్, గుడాల సత్యనారాయణ, పోలోజు రవిచారి, కోశాధికారి నిమ్మ మహేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

మహిళలు, బాలల భద్రతపై అవగాహన

మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్‌కుమార్

ములుగు, జూలై 25 (ప్రభాతవార్త): మహిళలు, బాలల భద్రతపై ములుగు మండలంలోని క్షీరసాగర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ నేతృత్వంలో షీటీం బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే కష్టపడి చదవాలన్నారు. మహిళలు, బాలల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కలిగి వుండాలన్నారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎస్ఓఎస్ యాప్, 100 నెంబర్ వంటి అత్యవసర సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ బృందం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ములుగు తహసీల్దార్‌గా రవీందర్‌రెడ్డి

ములుగు, జూలై 25 (ప్రభాతవార్త): మండల తహసీల్దార్‌గా రవీందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ములుగు తహసీల్దార్‌గా పని చేసిన ఆరిఫా హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వెళ్లగా సెక్రటేరియెట్‌లో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేసిన రవీందర్‌రెడ్డి పదోన్నతిపై ములుగు తహసీల్దార్‌గా వచ్చారు. గ్రూప్-2లో ఎంపికైన రవీందర్‌రెడ్డి శిక్షణలో భాగంగా 2018లో సంవత్సరం పాటు ములుగులో పనిచేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్ఐగా విధులు నిర్వహించి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు.

కళాకారులకు డప్పులు పంపిణీ

ములుగు, జూలై 25 (ప్రభాతవార్త): డప్పుకళాకారులు డప్పు వాయిద్యంలో మెలకువలు నేర్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని మాదిగ హక్కుల దండోరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్ల నరేందర్ అన్నారు. శుక్రవారం ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో డప్పు కళాకారులకు డప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల నగేష్, శ్రీనివాస్, లక్ష్మాపురం వెంకటేష్, నరిగాళ్ల గణేష్, బొడ్డు శంకర్, ఆదాసు రవి, గొంగటి మహేష్, పెద్ద రవి, గొంగటి రాజు, బొడ్డు మల్లేష్, ఆదాసు సురేందర్, బైలంపూర్ రవి, నల్ల పోచయ్య, బొడ్డు సతీష్, చెట్లపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్

మాట్లాడుతున్న మల్లిఖార్జున్‌గౌడ్

హుస్నాబాద్ టౌన్, జూలై 25, ప్రభాతవార్త : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డులో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలసి పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్‌తోపాటు బ్లీచింగ్ చల్లించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఇంటి చుట్టు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిల్వ ఉంటే దోమలు తయారై కుట్టడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాలఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డు ఆఫీసర్ల ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

మర్కుక్, జూలై 25 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన బక్కల వెంకటేష్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా అధిక మొత్తంలో ఖర్చు కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.20,500 చెక్కును శుక్రవారం వంటిమామిడి మార్కెట్ డైరెక్టర్ పత్తి నర్సింలుయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌గౌడ్, నాయకులు ప్రభు, పత్తి ఆంజనేయులుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం పేదలు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతుండగా ముఖ్యమంత్రి సహాయనిధి వారికి ఆర్థికంగా అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంతూరి సత్యనారాయణ, కుమార్, రవిగౌడ్, ప్రసాద్, బాబు, రాజు, యాదగిరి, పరమేష్, బక్కల కిష్టయ్య, బాలయ్య, బాలచంద్రం, సంజీవ, బక్కల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బెజ్జంకి, జూలై 25,ప్రభాతవార్త : మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన సంబు బాలయ్య, పుల్ల భవానిలు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం గుండారంలో నూతనంగా నియామకమైన కురుమ సంఘం కమిటీని సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు దేవయ్య, అంజయ్య, రామలింగారెడ్డి, తిరుపతి, నాగరాజు, మల్లేశం, బాబు,వినయ్ తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

-సమావేశంలో బిజెపి శ్రేణులకు సూచన

జహీరాబాద్, జూలై 25, ప్రభాతవార్త: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రతి స్థానంలో తన సత్తాను చాటాలని బిజెపి నాయకులు తోట చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మొగుడంపల్లి మండల

కాళికామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

జహీరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:

పట్టణ శివారులోని మొగుడంపల్లి చౌరస్తాలోని శ్రీకాళికామాత ఆలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పార్టీనాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ జి.విజయ్‌కుమార్, జహీరాబాద్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం శ్రీకేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, మాజీ ఎజిపి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బస్వరాజ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు

-ఎమ్మెల్యే సంజీవరెడ్డి

రేషన్‌కార్డులు అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నాగల్‌గిద్ద, జూలై 25, ప్రభాతవార్త:

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను విస్మరించి పాలన సాగించిందని, 10 ఏళ్ల పాలనలో పేదలకు ఏ ఒక్కరికీ రేషన్‌కార్డులు మంజూరుచేసిన పాపాన పోలేదని, కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరంలోనే దరఖాస్తులు చేసుకున్న అర్హులందరికీ రేషన్‌కార్డులు అందచేసిన ఘనత ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని రైతువేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి 371మంది లబ్దిదారులకు రేషన్‌కార్డులను అందచేశారు. దరఖాస్తులుచేసుకున్న అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు అవుతాయన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో, ఇప్పుడు రేవంత్‌రెడ్డి హయాంలోనే పేదప్రజలకు రేషన్‌కార్డులు అందించారని గుర్తుచేశారు. రేషన్‌కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, రేషన్‌కార్డు లబ్దిదారులు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిపోయిన ఇల్లు

మనూర్, జూలై 25, ప్రభాతవార్త:

గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలకేంద్రమైన మనూర్‌లోని గుడెపు సుశీల ఇల్లు కూలిపోయింది. ఇల్లు కూలిపోయిన ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పేదలమైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, కొత్త ఇల్లును నిర్మించి ఇవ్వాలని గుడెపు సుశీల వినతిచేశారు.

భారీ వర్షాలకు ప్రజలంతా జర భద్రం..

-గుజ్జపు మచ్చేందర్

నారాయణఖేడ్, జూలై 25, ప్రభాతవార్త:

భారీ వర్షాలకు ప్రజలంతా జర భద్రంగా ఉండాలని, కరెంటు స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్‌ఫార్మర్‌లను తాకకూడదని ప్రజలకు జియంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చందర్ విజ్ఞప్తిచేశారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రఐన వేడినీటినే త్రాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినకూడదని, సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రతలు పాటించాలని తెలిపారు. పాత గోడలు, పాత ఇళ్లు కూలిపోయే స్థితిలో ఉన్నా ముందుజాగ్రత తీసుకోవాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను త్వరితంగా నిర్మించాలి

-ఎంపిడివో ఎం.సత్తయ్య

లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

కొండాపూర్, జూలై 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపిడిఓ సత్తయ్య శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్‌కుమార్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీసభ్యులు మల్లేశం, విజయలక్ష్మి, నిర్మలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిడివో సత్తయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనలో భాగంగా సమ్రీన్‌బేగం బేస్మెంట్ బిల్లు అకౌంట్లో పడింది. ఇంకా మూడు ఇళ్లు గోపన్ నరసమ్మ, మంగలి అనిత, హరిజన్ అండాలుల బేస్‌మెంట్లు పూర్తయినవి. వాటికి బిల్లు కోసం ఫోటో క్యాప్చర్‌కి సిద్ధంచేసాం అన్నారు. మండల హౌసింగ్ ఎఈకి లబ్దిదారుల బేస్మెంట్ ఫోటోలు క్యాప్చర్ చేయాల్సిందిగా సూచించారు.

వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

అల్లాదుర్గంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

అల్లాదుర్గం, జూలై 25, ప్రభాతవార్త:

వికలాంగులకు ఇచ్చినహామీలను వెంటనే అమలుచేయాలని ఎంఆర్‌పిఎస్ మెదక్‌జిల్లా ప్రధానకార్యదర్శి మల్లిశెట్టి రవిమాదిగ డిమాండ్‌చేశారు. శుక్రవారం మండలకేంద్రమైన అల్లాదుర్గంలో ఎమ్మార్పీఎస్, అనుబంధసంఘాల ఆధ్వర్యంలో వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లిశెట్టి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన హామీమేరకు వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్షన్‌లను పెంచుతామని పేర్కొన్నారని, 20నెలలు గడుస్తున్నా ఇంతవరకు పెన్షన్‌లు పెంచకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ఆగస్టు 6వ తేదీలోపు వికలాంగులకు చేయూత, వితంతువులకు, వృద్ధులకు పించన్లు ఇవ్వకపోతే ఆగస్టు 13న భారీ ఎత్తున వికలాంగులతోకలిసి మహాగర్జన నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు జె. అశోక్, నర్సింలు, శివకుమార్, ముచ్చేందర్, సిహెచ్ మల్లేశం, యస్‌టి బంజారనాయకులు తుకారాం, మోహన్‌రాథోడ్, వికలాంగుల అధ్యక్షులు కిష్టయ్య, రజకసంఘంనాయకులు దుర్గయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

సన్మానం అందుకున్న సఫియా సుల్తానా

న్యాల్‌కల్, జూలై 25, ప్రభాతవార్త:

న్యూఢిల్లీలో 15రోజుల సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రెయినింగ్ (సిసిఆర్‌టి) ఎన్ఈపి 2020 జాతీయస్థాయి శిక్షణను ముగించుకున్న ఉపాధ్యాయిని సఫియా సుల్తానాను శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి ఉపాధ్యాయులు ఇలాంటి శిక్షణలు అందుకోవడం అవసరమని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే, జిల్లా గ్రంథాలయ చైర్మెన్, జిల్లా కలెక్టర్

కౌడిపల్లి, జూలై 25, ప్రభుతవార్త:

తెలంగాణ ప్రజాసంక్షేమమే ప్రభుత్వలక్ష్యం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మాకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కౌడిపల్లి గ్రామంలోని రైతువేదిక వద్ద నిర్వహించగా, ఎమ్మెల్యే సునీతారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన నాటినుండి ఒక ప్రణాళికబద్ధంగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి పేదల ఆత్మగౌరవం పెంచే కార్యక్రమాలని ప్రభుత్వం అందిస్తుందని ఆయన గుర్తు చేశారు. నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలో ఇప్పటివరకు 2508 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా, వీటితో పాటు 10,500 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందన్నారు. జిల్లాలో 87,491 మంది రైతుల ఖాతాల్లో రూ. 645 కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. ఇక నియోజకవర్గ పరిధిలో 28,790 మంది రైతులకు సంబంధించి రూ. 211 కోట్లు రూణ మాఫీ జరిగినట్లు ఆయన గుర్తు చేశారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఈనెల 25 నుండి ఆగస్టు 10 వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టడం పేద ప్రజలకు శుభపరిణామం అన్నారు. రేషన్ కార్డు ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలకు ఆధారం, ముఖ్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ, సిఎం సహాయనిధి, ఇందిరమ్మ ఇళ్లకు, పింఛన్ల ఎంపికకు అవసరమని ఆమె అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతు నియోజకవర్గంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాలని అన్నారు. రేషన్ కార్డు ప్రతి ఒక్క పౌరునికి ప్రామాణికం అని ఆమె అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని ఆమె డిమాండ్‌చేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మెన్, జిల్లా కలెక్టర్, ఎమ్మెలే చేతుల మీదుగా లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డలను అందజేశారు. కార్యక్రమంలో వీరితో పాటు ఆర్డీఓ మహిపాల్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, తహసీల్దార్ క్రిష్ణ, ఎంపిడిఓ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీహరి, లబ్దిదారులు పాల్గొన్నారు.

20లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు

-భూమిపూజ చేసిన కార్పొరేటర్ పుష్పనగేష్

అండర్‌గ్రౌండ్‌డ్రైనేజీకి భూమిపూజ చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, జూలై 25, ప్రభాతవార్త:

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని 11, 12వ బ్లాక్‌లలో 20లక్షల రూపాయలతో నిర్మించే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నిలపడమే లక్ష్యంగా పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నిర్మాణం పనులు శ్రావణమాసం బోనాల లోపల పూర్తయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ పనులు పూర్తయ్యాక సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీచేశారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ లోకేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్, మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్, కాంగ్రెస్ నాయకులు పీటర్, ఎల్వర్తి మల్లేశం, కాసాల వీరేశం, కాసాల సోమేష్, సామ్రాట్, ఎల్వర్తి బీరయ్య, ఊరెళ్ల సుధాకర్, కుమ్మరి రాజు, మల్లేష్, సంతోష్, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మా ఊరికి బస్సు నడపండి

-పొట్‌పల్లి విద్యార్థుల వినతి

బస్సు నడపాలని విద్యార్థులు వినతి చేస్తున్న దృశ్యం

సిర్గాపూర్, జూలై 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పొట్‌పల్లి గ్రామానికి ఆర్‌టిసి బస్సును నడపాలని గ్రామానికి చెందిన విద్యార్థులు ఆర్టీసి అధికారులకు వినతి చేశారు. గత సంవత్సరం తమ గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని, అధికారులు బస్సును ఎందుకు రద్దు చేశారని, ఫలితంగా ఇతర గ్రామాలకు (సిర్గాపూర్, నారాయణఖేడ్) విద్యను అందుకునేందుకు వెళ్లేందుకు నిత్యం అవస్థలు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసి అధికారులు, పాలకులు స్పందించి తమ గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని విద్యార్థులు వినతి చేస్తున్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

-మాజీ ఎంపిపి సుభాష్‌రెడ్డి

చౌటకూరు, జూలై 25, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్‌నేత భూంరెడ్డి సుభాష్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థులందరికీ శుక్రవారం పిఆర్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రాక్‌సూట్‌ను అందచేశారు. కార్యక్రమంలో పిఆర్ఆర్ ట్రస్ట్‌చైర్మన్ పార్కల రాం రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, మల్లేశం, రవీందర్ ముదిరాజ్, భాస్కర్, నాయకులు మల్లికార్జున్‌గౌడ్, కొల్కూరి మొగులయ్య, నరేందర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, ఆగమయ్య, ప్రభాకర్‌రెడ్డి, కైసర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరిపల్లి తండాకు పిహెచ్‌సి ఉపకేంద్రం మంజూరు

-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల పరిధిలోని ఉప్పరపల్లి తండాలో కొలువున్న మోతిమాత ఆలయ పరిసరాల్లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ నేత డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ధనసిరి మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా గతంలో మోతిమాత ఆలయాన్ని దర్శించుకున్న సందర్భంగా తండా వాసుల, కాంగ్రెస్ నాయకుల వినతి మేరకు పిహెచ్‌సి ఉపకేంద్రాన్ని మంజూరు చేస్తామని హామి చేశారని, చేసిన హామి మేరకు మంత్రి ఉప కేంద్రాన్ని మంజూరు చేశారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు గోపాల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు చందర్, గోవర్ధన్‌రెడ్డి, రూప్‌సింగ్, పాండు రాథోడ్, రాజు పవార్, కన్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఈఎస్ఐ

-సదాశివపేట ఈఎస్ఐ మేనేజర్ నాగయ్య

చెక్కు అందజేస్తున్న ఇఎస్ఐ బ్రాంచ్ మేనేజర్

సదాశివపేట, జూలై 25, ప్రభాతవార్త:

ఈఎస్ఐలో తమజీతం నుండి కొద్దిపాటిగా చేసే జమతో అపారమైన సేవలు, లాభాలు పొందవచ్చని సదాశివపేట ఈఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ నాగయ్య అన్నారు. సదాశివపేట మండలం బొబ్బిలిగామ గ్రామానికి చెందిన నల్లోల లక్ష్మయ్య మరణించడంతో అతనిభార్య కరుణమ్మకు ఒకలక్ష15వేల రూపాయలను డెత్ బెనిఫిట్ కింద అందించడం జరిగిందని అన్నారు. స్థానిక పెన్నార్‌స్టీల్ కంపెనీలో గత సంవత్సరం ఆగస్టు 1న లక్ష్మయ్య విధులు ముగించుకొని రాత్రి 10గంటల 40నిమిషాలకు బొబ్బిలిగామ గ్రామానికి వెళుతుండగా ప్రమాదం జరగడంతో వెంటనే సంగారెడ్డిలోని బాలాజీ హాస్పిటల్‌కు తీసుకు వెళ్లడం జరిగిందని, ఆరోగ్యం కుదుటపడకపోవడంతో ఆగస్టు 3న మరణించాడని అన్నారు. ఇందుకుగాను డెత్ బెనిఫిట్ కింద ఇప్పటివరకు రావలసిన ఒక లక్షపదిహేనువేల రూపాయలను అతనిభార్య కరుణమ్మపేర ఎస్బిఐ బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగిందని అన్నారు. ఇకముందు కూడా ఆమె జీవించి ఉన్నంతవరకు ప్రతినెల 11788 రూపాయలను బ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతినెల 21 వేల లోపు జీతం ఉన్న కార్మికులకు యాక్సిడెంట్ వల్ల కానీ ఆరోగ్యం బాగా లేకపోతేకాని, సమస్య ఏర్పడితే, మహిళలకు మేటర్నిటీ బెనిఫిట్‌లో మా కార్మిక రాజ్య బీమా సంస్థ ద్వారా చేయూతనిస్తుందని ఇంకా దెబ్బలు తగిలి ఆక్సిడెంట్ ద్వారా గాని మరణిస్తే దహన సంస్కారాలకు గాను 15 వేల రూపాయలను అందిస్తుందని మేనేజర్ నాగయ్య అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు అందచేసిన ఎమ్మెల్యే

నాగల్‌గిద్ద, జూలై 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సక్రునాయక్ తండాలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు శుక్రవారం మొదటి దశ (బేస్మెంట్) బిల్లులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని, మంజూరు అయిన లబ్దిదారులు త్వరితగతిన ఇంటిని నిర్మించుకోవాలన్నారు. ఇల్లు నిర్మించుకున్న వారికి దశలవారీగా వెనువెంటనే బిల్లులు అందచేస్తున్నట్లు పేర్కొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే...

మండల పరిధిలోని ఎస్గి గ్రామంలో శుక్రవారం గ్రామ స్వరాజ్యం సంస్థ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుట్టులో శిక్షణ పొందితే ఉపాధి పొందవచ్చన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీలేని రుణాలను అందిస్తోందని, ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించిందన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు విఠల్‌రావు పాటిల్, నారాయణజాదవ్, మనోహర్‌పాటిల్, అంజిరెడ్డి, నెహ్రూనాయక్, బస్వరాజ్‌పాటిల్, అనిల్ పాటిల్, రహీం, మహిళా సమైఖ్య మండల అధ్యక్షురాలు హీనా బేగం, కార్యదర్శి, శిక్షకురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఖేడ్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్

నారాయణఖేడ్, జూలై 24, ప్రభాతవార్త:

గత నాలుగైదు రోజుల నుండి ఓమోస్తరుగా వర్షాలు పడడంతో గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణప్రాంతాల వరకు వీధులు, బజార్లు, రోడ్లు బురదమయంగా మారి దోమలు వ్యాపించి ప్రజలు జ్వరాలబారిన పడే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖేడ్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ తెలిపారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ..ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛందంగా వ్యక్తిగత శుభ్రత పాటించి దోమలు చేరకుండా జాగ్రతలు పాటించాలన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా జలుబు,దగ్గు,గొంతునొప్పి,జ్వరం,కడుపునొప్పి,వాంతులు, విరేచనాలు,శ్వాసకోశసమస్యలు,జీర్ణంకాకపోవడంవంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రతలు పాటించాలన్నారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా,డెంగ్యూ జ్వరంతో పాటు హెపటైటిస్-ఎ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. లక్షణాలు కనిపించినట్లయితే నిరక్ష్యంచేయకుండా వెంటనే డాక్టర్లనుసంప్రతించడం ఉత్తమం అన్నారు. మనంనివసిస్తున్న ప్రాంతాల చుట్టుప్రక్కల ఎక్కడా మురుగునీరులేకుండా చూసుకోవాలన్నారు. వీలైనంతవరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు, కాచి, చల్లార్చిన నీటిని తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు.

విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలి

-మండల విద్యాధికారి శంకర్

సికెఆర్ పి-5: పఠశాలలో మొక్కలు నాటుతున్న ఎంఈఓ శంకర్

చౌటకూరు, జూలై 25, ప్రభాతవార్త:

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని మండల విద్యాధికారి వి.శంకర్ ఉపాధ్యాయులకు సూచించారు. మండల పరిధిలోని శివంపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రాథమికస్థాయి పాఠశాలల కాంప్లెక్స్ సమావేశంలో శంకర్ పాల్గొని ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. లక్ష్యాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించాలన్నారు. యూనిఫామ్స్, నోటు పుస్తకాలు, టెక్స్ట్‌బుక్స్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ రెగ్యూలర్‌గా ఉండేట్లు చర్యలు తీసుకోవాలన్నారు. హెర్బల్ ప్లాంటేషన్‌లో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలునాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ, ఆర్పీలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి

-డిసిహెచ్ఎస్ సంగారెడ్డి

ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ సంగారెడ్డి

జోగిపేట, జూలై 25, ప్రభాతవార్త:

డాక్టర్లు సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలని డిసిహెచ్ఎస్ సంగారెడ్డి సూచించారు. శుక్రవారం జోగిపేట ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతివార్డులో తిరుగుతూ రోగులకు అందుతున్న సేవల గురించి ఆరాతీశారు. వైద్యసేవలు మరింత మెరుగుపరచాలని, ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎవరైనా సొంత వైద్యం మానుకోవాలని, తప్పనిసరిగా ఆసుపత్రికి వచ్చి తగిన చికిత్స పొందాలని ఆయన సూచించారు. ఆసుపత్రిలో ఓపి వివరాలనుకూడా ఆయన తెలుసుకున్నారు. ఆయనకు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య, ఆర్ఎంవో అశోక్‌లు ఆసుపత్రికి సంబంధించిన పలు అంశాలను వివరించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలి

-అందోలు-జోగిపేట మున్సిపల్ కమిషనర్ ఎ.రవీందర్

మురికి ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న మున్సిపల్ సిబ్బంది

జోగిపేట, జూలై 25, ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందోలు-జోగిపేట మున్సిపల్ కమీషనర్ ఏ.రవీందర్ సూచించారు. శుక్రవారంనాడు 14వ వార్డులో పర్యటించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగింపచేశారు. అలాగే నాలా సిల్ట్ తీయించారు. 18వ వార్డులో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. దోమల మందు పిచికారి చేయించటంతోపాటు మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లిపించారు. పబ్లిక్ టాయిలెట్ నిర్వహణ, పర్యవేక్షణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి శానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి.నారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి

-ఎస్ఐ విద్య చరణ్‌రెడ్డి

నారాయణఖేడ్, జూలై 25, ప్రభాతవార్త:

ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు ముందు జాగ్రత్త పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విద్య చరణ్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షాల సమయంలో ఎవరూ నీటిప్రవాహం ఎక్కువగా ఉన్న వాగులు, వంకలు, చెరువులు, లోతైన ప్రాంతాలకు వెళ్లకండి అని, విద్యుత్ తీగలు తెగిపడే అవకాశమున్నందున, వాటికి దూరంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితి కనిపించినట్లయితే వెంటనే 100నంబరుకు సమాచారం ఇవ్వాలని, పిల్లలను బయటకు పంపవద్దని, ఆటల కోసం నీటి ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలని, లోతట్టు